# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మురళిని మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా మిత్రులు

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 21**

కారంపూడి మీడియా మిత్రులు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళి గారిని గురువారం మాచర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా కార్యదర్శి ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మురళి మాట్లాడుతూ మీడియా మిత్రులు అందరూ ఐక్యతతో ఉండాలని అన్నారు. మురళిని కలిసిన వారిలో సూరేపల్లి కోటేశ్వరరావు, పర్వతం పరమేష్, జోరిగే సైదా కోటేశ్వరరావు, వెంకటేష్ పెనుగొండ్ల, గొల్లపూడి చిన్న వెంకటేశ్వర్లు, ఉన్నారు.



పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యం..
# నిజమైన సంతోషమే దేశానికి అసలైన స్వాతంత్ర్యం

**కేంద్రప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.**

**పథకాల అమలుకంటే ఆరోగ్యరక్షణకే అధికప్రాధాన్యమివ్వాలి.**

**ఉచిత ఆరోగ్య బీమా ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు.. సంపన్నులు పొందే ఉన్నతస్థాయి వైద్యసేవలు అందించాలి**

**సామినేని ట్రస్ట్ ఏర్పాటుచేసిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**










**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 21**

సంపన్నులు సమాజంలోని అట్టడుగువర్గాలకు అండగా నిలవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం నెరవేర్చేక్రమంలో దాతలు సమాజహితానికి తమవంతు సేవలు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. పీ-4 పథకంతో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప ఆలోచన, అమలుకు కొంత సమయం పట్టినా.. దానివల్ల కలిగే ఫలితాలు ఎంతో గొప్పగా ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు. సామినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యడ్లపాడు మండలం బోయపాలెంలోని అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణలో ఏర్పాటుచేసిన బసవతారకం ఇండో అమెరికన్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**కేంద్రప్రభుత్వం పేదలకు ఉచిత ఆరోగ్యబీమా అందించాలి**

పేదల ఆరోగ్య రక్షణకోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషి చేయాలన్న ప్రత్తిపాటి.. ప్రజలకు ఉచిత వైద్యసేవలు, ఉచిత ఆరోగ్యబీమా అందించే దిశగా కేంద్రప్రభుత్వం ఆలోచించాలని, ఎన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అందించినా ప్రజలఆరోగ్యానికి సాటిరావని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ ద్వారా పేదల ఆరోగ్యరక్షణకు అండగా నిలుస్తోందని, సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా పేదలవైద్యానికి అండగా నిలుస్తున్నప్పటికీ, ఇంకా చాలామంది పేద, మధ్యతరగతి వర్గాలు సరైన..నాణ్యమైన కార్పొరేట్ వైద్యసేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యం...**
**అసలైన సంతోషంతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం**

ప్రజల సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా ఉన్నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్టని ప్రత్తిపాటి చెప్పారు. అనేక రాష్ట్రప్రభుత్వాలు ఆర్థికసమస్యలతో ప్రజారోగ్యంపై సరైన దృష్టి పెట్టలేకపోతోందన్న ప్రత్తిపాటి.. కేంద్రప్రభుత్వం నూతనవిధానాలతో దేశ ప్రజల ఆరోగ్యరక్షణ దిశగా ఆలోచన చేయాలన్నారు. క్యాన్సర్ గుర్తించడం కష్టమని.. దాని లక్షణాలు కూడా త్వరగా బయటపడవని.. ప్రజలు ఎప్పటికప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం మంచిదని ప్రత్తిపాటి సూచించారు. తొలిదశలో ఉంటే క్యాన్సర్ నిర్మూలన తేలికేనని.. నిజంగా వ్యాధిబారిన పడినవారు భయపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి చెప్పారు.

**క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహణలో కోడెల సేవలు వెలకట్టలేనివి**

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ సెంటర్ పనితీరు నిర్వహణలో కీ.శే. కోడెల శివప్రసాదరావు ఎంతో కృషి చేశారని, ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి చెప్పారు. స్వలాభం.. స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా ఎందరో గొప్పవ్యక్తుల సహాయ సహకారాల వల్లే బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వైద్యసేవలు మారుమూల గ్రామాలకు కూడా చేరుతున్నాయన్నారు. సామినేని ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, విద్యావేత్త శ్రీ సామినేని కోటేశ్వరరావు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు.. ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి ప్రశంసించారు. 21, 22 తేదీల్లో నిర్వహేంచే క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్యశిబిరాన్ని నియోజకవర్గప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో సామినేని కోటేశ్వరరావు, ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్ర రత్తయ్య, కాకతీయ సాంబశివరావు, కందుల రమణ, ముద్దన నాగేశ్వరరావు, మద్దుమలా రవి, కందిమల్ల రాఘవరావు, అడుసుమిల్లి మోహనరావు, డాక్టర్ రేణుక తదితరులున్నారు.

# ఈ నెల 24న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 21:**

వ్యవసాయ మార్కెట్కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఈ నెల 24వ తేదీన నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. నూతన కమిటీ కి సంబంధించి ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఈ నెల 12వ తేదీ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా షేక్ కరిముల్లా, ఉపాధ్యక్షుడుగా పిల్లి కోటితో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గౌరవ చైర్మన్గా వ్యవహరించనున్నారు. డైరెక్టర్లుగా జాష్టి రవి, పోపూరి హనుమంతరావు, అముడాల లీలా కిషోర్, చెన్నంశెట్టి పద్మ, నెల్లూరి శాంతి ప్రియ, గూడె అంజలి,పల్లపు సుమలత, అనంత వీర కుమారి, కురపాటి మల్లేశ్వరి, మంద దుర్గా భవాని,మొగిలి వెంకట నారాయణ, కాట్రు శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ నబిలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరు కాకుండా కమిటీలో ఎక్సె అఫిషియో సభ్యులుగా యడ్లపాడు మండలం సొలస ప్రాథమిక పరపతి సంఘంమ అధ్యక్షుడు,నరసరావుపేటకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా వ్యవసాయ వాణిజ్య అండ్ మార్కెటింగ్ అధికారి వ్యవహరించనున్నారు.

# గురివింద గింజ సామెతగా ఈ పిటీషన్ విజయ్ కుమార్ వేశారు.గాదె వెంకటేశ్వరరావు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.21.**

రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం,రైతుల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై విజయ్ కుమార్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. సీనియర్ ఐఏఎస్ హోదాలో ఉండి పబ్లిక్ మీటింగ్ లో విజయ కుమార్ పాటలు పాడ లేదా.. అమర్ రాజా బ్యాటరీ ల కంపెనీ రాష్ట్రం నుంచి వెళ్ళిపోవటంలో నీ పాత్ర లేదా.. తాడేపల్లి డైరెక్షన్ లో పిటీషన్ వేసి ప్రజలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఎక్కడా అధికార దుర్వినియోగానికి పాల్పడ లేదు. జనసేన పార్టీ పెట్టాక ప్రజలకు సేవ చేయటమే లక్ష్యంగా పెట్టుకుని పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో విజయ కుమార్ వందలకోట్లు వెనకేసుకోలేదా. పంచాయితీ రాజ్ శాఖ ను పునరుజ్జీవనం కలిగించి, సర్పంచ్లకు గౌరవం కల్పించారు. అధికార దుర్వినియోగం వైసీపీ పాలనలో జరిగింది. వైసీపీ నేతలు రాజకీయాన్ని వ్యాపారం చేసి వందలకోట్లు దోచుకున్నారు. చట్టప్రకారం విజయ కుమార్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అవాస్తవాల తో పిటీషన్ వేయగానే ప్రజలు నమ్మేందుకు సిద్దంగా లేరు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులు పవన్ కళ్యాణ్. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, శిఖా బాల కోటేశ్వరరావు(బాలు), చట్టాల త్రినాథ్,మధు లాల్,పవన్ వెంకీ,కిషోర్ పాల్గొన్నారు.

# జిఎంసికి మేయర్,కమిషనర్ల, కృషితో భారీగా ఆదాయం...

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 21**

నగరపాలక సంస్థ చరిత్రలో రికార్డ్ గా కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్ షాప్ ల లీజు బహిరంగ వేలం ఈ నెల 18 నుండి 20 వరకు జరిగిన బహిరంగ వేలంలో ఎన్నడూ లేని విధంగా 81 షాప్ ల ద్వారా నెలకు రూ.50 లక్షలు జిఎంసికి అద్దెలు వచ్చేలా వేలం గతంలో నెలకు రూ.6.80 లక్షలు మాత్రమే ఉండే ఆదాయం మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు కృషితో భారీ పెరుగుదల ఫలితంగా నగరపాలక సంస్థకు ఏడాదికి షుమారు రు.6 కోట్లు ఆదాయం షాప్ నెంబర్ 67కి రికార్డ్ స్థాయిలో రూ.5.50 లక్షలకు వేలం నగరపాలక సంస్థకు భారీ ఆదాయం రావడం పై హర్షం వ్యక్తం చేస్తున్న నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు.






# ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం




**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 21**

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న మోహన్ రావు కాలనీ నందు ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంకి వేటపాలెం ఎంపీడీవో ఎం.రాజేష్ బాబు ప్రిపేర్ సీనియర్ ఎంప్లాయిస్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్వీ. రమణారెడ్డి కోఆర్డినేటర్ ,ఆశ, ప్రిపేర్ సిబ్బంది దేవమని, స్వాతి, రాజకుమారి నాగజ్యోతి, శ్రీలేఖ,మెర్సి,పావని మయూరి, హెప్సిబా, మంజుల గ్రామంలోని వృద్ధులు 70కి పైగా పాల్గొనడం జరిగింది.ఎంపీడీవో మాట్లాడుతూ ఈ వృద్ధుల సంక్షేమ కార్యక్రమం చేయటం చాలా ప్రధానమైన అంశంగా భావించవచ్చునని ఈ వృద్ధుల సంక్షేమ సంఘం ద్వారా ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించడం జరిగింది . అదేవిధంగా సేవా సంస్థ చేస్తున్నటువంటి వృద్ధుల సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సలహాలు,సూచనలు,సూత్రాలు, వ్యవసాయానికి సంబంధించినటువంటి ప్రకృతి వ్యవసాయ విధానాలు,ఆడోల్సే%ళి%ట్ ప్రోగ్రాములు ఇవన్నీ కూడా సమాజాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలియజేయడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్స్ కి అనేక రకాల ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి పెన్షన్ కూడా ప్రతి ఒక్కరు సదుపాయాన్ని అందిపుచ్చుకోవాలని కూడా తెలియజేశారు. డిజిటల్ పద్ధతిలో వస్తున్నటువంటి వయోవృద్ధులకు డిజిటల్ కార్డులు సీనియర్ సిటిజన్స్ కార్డులను నమోదు చేసుకొని సభ్యత్వం పొందాలని తెలియజేశారు. వృద్ధాప్యం పెరిగే కొలది అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని మానసిక ఒత్తిడి ఎదురవుతుందని ఆర్థిక సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు మానసికంగా దిగులు చెందుతారని దీనిని అధిగమించుటకు వ్యాయామాలు ఆరోగ్య సలహాలు సూచనలు, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని తెలియజేశారు.



# నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సుడిగాలి పర్యటన

### రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
### జగన్మోహన్ రెడ్డికి రాజకీయ పరిజ్ఞానం లేక రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారు
### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి - సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 21**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పరిశీలనలు చేశారు. మొత్తం రూ. 1.25 కోట్ల వ్యయంతో కల్వర్టులు, సైడ్ కాలువలు, డ్రైనేజీ పనులు, పైప్‌లైన్ లీకేజీల పరిష్కారం వంటి పనులు ప్రారంభమయ్యాయి.

**ప్రారంభించిన, పరిశీలించిన పనుల వివరాలు:**

31వ వార్డులో సింధు స్కూల్ సమీపంలో రూ. 33 లక్షలతో నిర్మించిన ఆర్సీసీ కల్వర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. కెవిఎస్ఆర్ కళ్యాణ మండపం ఎదురుగా, దొడ్ల డైరీ సమీపంలో నిర్మించిన డ్రైనేజీ పనులు పరిశీలించారు. మిట్ట బజార్ వద్ద డ్రైనేజీ లీకేజీ సమస్యను స్వయంగా పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శిశు మందిరం పక్కన రోడ్డు, కాలువల శంకుస్థాపన చేశారు. శివ సంజీవయ్య కాలనీ సమాధుల తోట అభివృద్ధి పనులను పరిశీలించారు. బరంపేట శ్రీ బ్రహ్మానందరెడ్డి హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ – రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయ పరిజ్ఞానం లేకుండా రాష్ట్రాన్ని వెనక్కి నడిపించారని విమర్శించారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్






గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు. తాను గత 16 నెలలుగా ఎమ్మెల్యేగా ప్రజల మధ్యే ఉంటూ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. నరసరావుపేట మున్సిపాలిటీ దేశవ్యాప్తంగా శానిటేషన్ విభాగంలో స్టార్ వన్ ర్యాంకు సాధించడం తన సేవలకు గుర్తింపుగా భావిస్తున్నానని అన్నారు. వర్షాలు కురిసినప్పుడు నీరు ఇళ్లలోకి రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, మంచినీటి పైపులైన్లు, చెరువుల మరమ్మత్తులు జరిపామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని తెలిపారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపే లక్ష్యం

### కమిషనర్ పులి శ్రీనివాసులు






**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.21**

ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కృషి చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ ఇన్నర్ రింగ్ రోడ్, గాయత్రి నగర్, బ్రాడీపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులను, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటి, నగరాన్ని సుందర, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దుకోవడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా నగరంలో ప్రతి పార్క్ లో, వాకింగ్ ట్రాక్ లు, ఖాళీ స్థలాలు, ప్రధాన, అంతర్గత రోడ్ల వెంబడి మొక్కలు నాటేందుకు, అనంతరం వాటిని పరిరక్షించడానికి స్థానికులు, వాకర్స్, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగం అధికారులు, సిబ్బంది పార్క్ లను శుభ్రంగా ఉంచడానికి శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, బహుళ అంతస్తు భవన నిర్మాణదారులు తప్పనిసరిగా నిబంధనల మేరకే నిర్మాణాలు చేయాలని, భవన నిర్మాణ అనంతరం నిర్మాణ వ్యర్థాలను వారే తొలగించాలన్నారు. ప్రతి భవనం ర్యాంప్ లను రోడ్ల మీదకు రాకుండా ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి: సీఐ టీవీ శ్రీనివాసరావు




**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 21**

ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కారంపూడి సర్కిల్ సీఐ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో అయన మాట్లాడుతూ కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు,నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులను తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు పరిమిషన్ కు మీసేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాసు పాలుగోన్నారు.

## గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### డిఎస్పీ మహమ్మద్ మోయిన్

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 21**

చీరాల నియోజకవర్గంలో వినాయక చవితి సందర్భంగా శాంతియుత నిర్వహణకు డిఎస్పీ మహమ్మద్ మోయిన్ సూచనలు జారీ చేశారు. మండపాలకు పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరి. రాత్రి 10 గంటల తర్వాత డీజే నిషేధం, ట్రాఫిక్ కు ఆటంకం కలిగించరాదు. మద్యం సేవించడం, బాణసంచా, బలవంతపు చందాలు నిషేధం. సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్ టి0గ్విషర్ లు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐలు ,ఎస్సైలు పాల్గొన్నారు.




## ఆగష్టు 28 ప్రతిజ్ఞ దినం జయప్రదం చేయండి -వామపక్ష పార్టీలు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.21**

ఆగస్టు 28వ తేదీ విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినాన్ని విద్యుత్ పోరాట ప్రతిజ్ఞ దినంగా జరపాలని రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దానిలో భాగంగా ఆరోజు గుంటూరు జిల్లాలోని అన్ని పట్టణ,మండల కేంద్రాలు, గ్రామ, వార్డు స్థాయిల్లో ప్రజానీకం విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రస్తుత విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేయాలని సిపియం, సిపిఐ, సిపిఐ(ఎమ్.ఎల్), సిపిఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎమ్.ఎల్) ప్రజాపోరు, సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్‌స్టార్, ఎమ్.సిపిఐ(యు), సిపిఐ (ఎమ్.ఎల్) లిబరేషన్ పార్టీలు పిలుపునిస్తున్నాయి. నేడు 2/7 బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో వామపక్షపార్టీలతో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజానీకంపై భారీ ఎత్తున విద్యుత్ భారాలు మోపింది దీన్ని ప్రతిఘటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమం జరిగింది. దానిలో భాగంగా 2000 ఆగస్టు 28వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపు ఇవ్వబడిరది. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శనకారులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించి పోలీసు కాల్పులకు పాల్పడిరది. పోలీసు కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అనే కార్యకర్తలు మరణించారు. వందలాదిమందికి బుల్లెట్ గాయాలయ్యాయి. వేలాదిమంది లాఠీ చార్జ్ తో క్షతగాత్రులయ్యారు. ఆ ప్రభావంతో తదుపరి 20 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపేందుకు సాహసించలేదు. గత వైసిపి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలు, విద్యుత్ ఇంధన కొనుగోలు సర్దుబాటు చార్జీలు తదితర పేర్లతో భారీగా విద్యుత్తు చార్జీల భారం మోపటం ప్రారంభించింది. స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్తు ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో ప్రస్తుత కూటమి నేతలు వైసిపి ప్రభుత్వం మోపిన విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు పెంచబోమని, విద్యుత్తు భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 15 నెలల కాలంలో మరింతగా అదనపు భారాలను ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతోను, ట్రూఅప్ చార్జీల పేరుతోనూ మోపుతున్నది. స్మార్ట్ మీటర్లను కూడా మొదట ప్రభుత్వ కార్యాలయాలకు తదుపరి వ్యాపార సంస్థలకు, ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లోని గృహ వినియోగదారులకు ఇంటింటికి బిగించే పని చేస్తున్నారు. తదుపరి ఇతర పట్టణాలు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించాలని ఇందుకు అయ్యేటువంటి ఖర్చు కోసం విద్యుత్ సంస్థలు అదనంగా అప్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం అనుమతించింది. అంతిమంగా ఈ భారాలన్నీ వినియోగదారుల మీద తడిసి మోపెడవుతాయి. ఈ విద్యుత్ భారాలు మరియు స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో ప్రతిఘటన ఉద్యమం సాగుతున్నది. ఈ ఉద్యమాన్ని వామపక్ష పార్టీలు బలపరుస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రజానీకం అంతా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఆగస్టు 28వ తేదీన జరిగే ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాయి. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సిపిఐ జిల్లా కార్యదర్శి కొటా మాల్యాద్రి, సిపిఐ(ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి వి.నరసింహారావు, సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్, సిపిఐ(ఎమ్.ఎల్) ప్రజాపోరు నాయకులు పి.కొటేశ్వరరావు, ఎమ్.సిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అమర్తలూరు వెంకటేశ్వరరావు, సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, సిపిఐ రాష్ట్ర నాయకులు వి.రాధాకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, జిల్లా నాయకులు చిన్న తిరుపతయ్య, మేడా హనుమంతరావు, పి.సత్యనారాయణ, ఆర్.అంజిబాబు, చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 21:**

విద్యా మరియు పరిశోధన జ్ఞానాన్ని పెంపొందించడమే ఈ నూతన పిడిఎఫ్ లక్ష్యం... బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఆగస్టు, 18–23 వరకు ఒక వారం ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ని నిర్వహిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ నూతన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాములు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పల్నేని శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి మానవ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా సివిల్ ఇంజనీరింగ్ లో అధునాతన ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీలను పరిచయం చేయటం, స్మార్ట్ నిర్మాణం కోసం ఆచరణాత్మక డిజిటల్ మరియు ఆటో మేషన్ సాధనాలను ప్రదర్శించడం మరియు స్ట్రక్చర్ హెల్త్ మానిటరింగ్ జియోస్ ఫేషియల్ విశ్లేషణ మరియు స్మార్ట్ మెటీరియల్ లలో నైపుణ్యాలలో పెంపొందించే నిపుణులతో కూడిన బహుళ విభాగ సహకారాన్ని పెంపొందించడం, స్థిరమైన మరియు సురక్షితమైన నిర్మాణ పద్ధతులను స్వీకరించడానికి ప్రోత్సహించడం అలాగే సివిల్ ఇంజనీరింగ్ కోసం డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం మరియు ప్రిడిక్టివ్ అనలిటిక్స్ లో సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ఈ పిడిఎఫ్ కార్యక్రమం లక్ష్యమని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %။ఊ% లు మరియు %శ్రీ।ఊ% లు వంటి జాతీయ సంస్థల నుండి రిసోర్స్ పర్సన్లు అలాగే పరిశ్రమల నిపుణులు అంతర్జాతీయ అధ్యాపకులతో సెషన్స్ కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని రంగంలో తాజామానాలకు గురికావడంపై దృష్టి ఉంటుందని తెలియజేశారు.ఈ నూతన టెక్నాలజీలో జ్ఞానాన్ని పెంపొందించే విధంగా నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రతి ఒకరు పాల్గొని నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని కళాశాల యాజమాన్యం కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ రమాదేవి మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి చంద్రశేఖర్, పిడిఎఫ్ సౌండ్ నాయకర్త డాక్టర్ సిహెచ్ నాగ సతీష్ కుమార్ సివిల్ ఇంజనీరింగ్ యాజమాన్యం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష సమావేశం

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జి ఎస్ డి పి) ఎంఐ ట్యాంకులు – గ్రౌండ్ వాటర్ నిర్వహణ, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు – అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ తదితర ముఖ్య అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ మరియు జిల్లా అధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



# విద్యార్థులకు శక్తి యాప్, సైబర్ నేరాలపై అవగాహన

## విద్యార్థులకు శక్తి యాప్,సైబర్ నేరాలపై అవగాహన





**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 21**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో చీరాల మండలం ఈపురుపాలెం బోయినవారిపాలెం రోడ్ లో గల ఆదర్శ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం విద్యార్థిని విద్యార్థుల కోసం చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమాన్ని ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ , చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ హరి బాబు మరియు కానిస్టేబుల్ కే సుబ్బారావు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శక్తి బృందం ఎస్సై ఏ హరిబాబు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడు తుందని వివరించడం జరిగింది. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి బృందం ఎస్సై ఏ హరిబాబు , కే సుబ్బారావు , ఆదర్శ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ జి ఉమామహేశ్వర రావు , ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొనడం జరిగినది. శక్తి బృందం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ మీ ఆదర్శ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ .

## నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బి. సి విభాగం కమిటీ మరియు టి.ఎన్.టి.యు.సి విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 21:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నియోజకవర్గ బి. సి సెల్ కార్యవర్గాన్ని మరియు టి.ఎన్.టి.యు.సి విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ బి. సి సెల్ కమిటీ అధ్యక్షులుగా తన్నీరు పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కురిచేటి వీర బ్రహ్మం లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి విభాగం అధ్యక్షులుగా బోనం శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా కొరబండి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సాతులూరు పెట్రోల్ బంకు వద్ద కారు, జీపు ఢీ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 21:**

నాదెండ్ల : మండలంలోని సాతులూరు పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు. అటుగా వస్తున్న ఆటో డ్రైవర్ మద్యం తాగి ఆటో నడపడంతో వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో కారు, జీపు పూర్తిగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



## మొత్తం రూ .1కోటి 66లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన -ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 21**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 25వ డివిజన్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు వంటి పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. మొత్తం 4 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. వీటిలో కొత్త కాలనీ తిరుపతమ్మ తల్లి ఆలయం (సి పి టి రోడ్) నుండి కొత్త కాలనీ 1వ లైన్ వరకు వెట్ మిక్స్ రోడ్డు (డబ్ల్యూ ఎం ఎం) ను రూ.20 లక్షలతో నిర్మించనుండగా, దుర్గా నగర్ 3వ లైన్ వద్ద సీసీ డ్రెయిన్, ఆర్‌సీసీ కల్వర్టులను నిర్మించి స్థాపం రోడ్డుకు అనుసంధానం చేయడానికి రూ.26 లక్షలు కేటాయించారు. అలాగే గెలాక్సీ బార్ రోడ్ (డివిజన్ 25) లో జి ఎస్ బి, డబ్ల్యూ ఎం ఎం. రోడ్లను నిర్మించేందుకు రూ.60 లక్షలు వెచ్చించనుండగా, కావేరి నగర్ 1వ మరియు 2వ లైన్లలో సీసీ డ్రెయిన్లు, సీసీ రోడ్లు, ఆర్‌సీసీ కల్వర్టులు ఏర్పాటు చేసేందుకు రూ.60 లక్షలు కేటాయించారు. మొత్తంగా ప్రజల సౌకర్యార్థం మొత్తం రూ.1 కోటి 66లక్షలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తొలగించాలన్న కృతనిశ్చయంతో ఈ డ్రైన్లు, కల్వర్టులు నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. ప్రధాన రోడ్ల నుండి శివారు ప్రాంతాల వరకు సమానంగా మౌలిక వసతులు కల్పించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. కార్పొరేషన్ ఆర్థికంగా బలంగా ఉండటం, ప్రభుత్వం నుండి తక్షణ అనుమతులు రావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. భవిష్యత్తులో పీపీపీ మోడల్‌లో భవన నిర్మాణాలు, మౌలిక వసతుల విస్తరణ చేపట్టేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిజాయితీతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు, కదిరి సంజయ్, చెంబేటి మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో రజకులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి -రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.21**



ఐటీ అండ్ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి వ్రాయు విన్నపము. రాచకొండ లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మొన్న జరిగిన ఎన్నికల ప్రచారంలో రజకులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని పత్రిక పూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి తెలుయు పరుస్తూ ఆరోజు





తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఎలక్షన్ టైం లో బీసీ డిక్లేషన్ రజకుల కోసం ఏర్పాటు చేసిన రజకుల డిక్లరేషన్ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తాను అప్పటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు, జీవో నెంబర్ 343 అమలు చేసి, చెరువులు దోబీ ఘాట్లు పై రజకులకే హక్కులు, ఈవో నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో వాషర్ మెన్ పోస్టులను రజకులతో భర్తీ, తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాలయాలు ఆసుపత్రులు ప్రభుత్వ ఆఫీసుల్లో వస్త్రాలను ఉతికే కాంట్రాక్టులు రజకులకే, ప్రముఖ దేవాలయాల ట్రస్ట్ బోర్డులో సభ్యత్వం, ధోబిఘాట్ స్థలాలను పరిరక్షణ అండ్ శాశ్వత హక్కులు, లాండ్రీ షాపులు అండ్ దోబి ఘాట్లకు 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని మేన పోస్టులో పెట్టిన అప్పటి ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటి బీసీ విభాగం అధ్యక్షులు ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్ర మేనిఫెస్టో పెట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలపరుస్తామని చెప్పడం జరిగిందని లక్ష్మయ్య తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి వినతి పత్రం ద్వారా తెలుయపరుస్తున్నాము తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

14

మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ కార్యక్రమాలు నిరావహించారు

నరసరావుపేటలోని భవిత స్కూల్ దివ్యాంగుల పిల్లలకు ఫిట్నెస్ - క్రీడా కిట్లు పంపిణీ చేశారు.

చిరంజీవి యువత అధ్యక్షులు అద్దేపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 21**

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని భవిత స్కూల్ లో చిరంజీవి యువత అధ్యక్షులు అద్దేపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగుల పిల్లలకు ఫిట్నెస్ %ఇ% క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నవభారత్ నిర్మాణ్ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి తన చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చిరంజీవి చూపుతున్న అండదండలు అమూల్యమని, సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సేవాగుణంతో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణం శెట్టి గోవిందరావు, బ్రహ్మం, గుప్తా శ్రీకాంత్, సంక నాగరాజు, గొట్టిపాటి శివ, మోదుగుల వేములయ్య, ముత్యాల పుల్లారావు, దొడ్డి వినయ్, వలిశెట్టి నరసింహ తదితర అభిమానులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి -ఎస్సై రవీంద్ర




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 21**

కర్లపాలెం మండలం ప్రజలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామంలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శాంతియుతంగా అందరి సహకారంతో జరగాలని పోలీసులు కోరుతున్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మండపాలలో యంత్రాలను డీజే సౌండ్ సిస్టం రాత్రి పది గంటల తరువాత వినియోగించరాదు. ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. మద్యం సేవించి పండుగల్లో పాల్గొన్నరాదు. అశాంతి కలిగించే నినాదాలు పాటలు ప్రవర్తన పూర్తిగా నిషేధం. నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించి పోలీసులు సూచించిన మార్గాలని ఉపయోగించాలి. మండపాలనిర్వాహకులు సీసీ కెమెరా ను ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రత చర్యలు చేపట్టాలి.ఏమైనా అనుమానస్పదంగా మండపంలో వ్యక్తులు వస్తువులు గమనించిన వెంట పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పరిమిషన్ కొరకు పోలీస్ యాప్ లో నమోదు చేసుకున్నట్లయితే సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయడం జరుగుతుంది. వినాయక మండపాలు ఏర్పాటు చేసినవారు రాత్రి సమయంలో అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండవలెను.వినాయక మండపాలు ఏర్పాట్లు బలవంతపు చందాలు వసూలు చేయరాదు.అట్లు ఎవరైనా చేసిన యెడల పోలీస్ వారికి 112 కి చేసి తెలియపరచగలరు. వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదు. ప్రజలందరూ పోలీసులు ఇచ్చే ఈ సూచనలు పాటించి గణేష్ పండుగను శాంతియుతంగా భక్తి పర్వంతో నిర్వహించుకోవాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలి-ఎస్ఎఫ్ఐ.

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.21**

స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందించాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేయాలి హాస్టల్ విద్యార్థులకు నెలకు రూపాయలు మూడు వేలకు మెస్ బిల్లులు పెంచాలి ,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి. హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి సొంత భవనాలను నిర్మించాలి ఎడిట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి ఎడిట్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న జీవో 42, 35 లను రద్దు చేయాలి. యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి కాళీ వీసీ పోస్టులు భర్తీ చేయాలి. అర్హులైన వారికి తల్లికి వందనం రూపాయలు15,000 ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలి. వెనుకబడిన ప్రాంతాలకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. అలాగే మండలానికి ఒక ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్, నియోజక వర్గానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ నగర అధ్యక్ష కార్యదర్శులు సౌమ్య యశ్వంత్ నగర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు.



# కనీస వేతనం రూ.26 వేలివ్వాలి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 21 :**
పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. 5జీ మొబైల్ ఫోన్లను అందించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రాట్యుటి అందించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, గురునాథం, రేవతి, ఐఎఫ్టీయూ నాయకులు భారతీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల కోసమే మాజీ ఎమ్మెల్యే ఈ హత్య ప్రయత్నం

**మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను తగలబెట్టిన టిడిపి శ్రేణులు.**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 21**
మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీ అనే పేరుని జీర్ణించుకోలేక మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హతమారిస్తే ఉప ఎన్నికల వచ్చి తను గెలవచ్చునని ఉద్దేశం తోటి మా ఎమ్మెల్యే పై రౌడీ మూకలతో హత్య చేయించాలని చూశారని ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు బిత్రగుంట వెంకట్రావు అన్నారు. గురువారం ముసునూరు రెండో క్లస్టరీ వారితో కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరం క్వారీలో ఎమ్మెల్యే కావ్యకృష్ణ రెడ్డిని డ్రోన్ సాయంతో పసిగట్టి హత్య చేయాలని చూసినా అన్నారు. రామిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, రామిరెడ్డి ని అరెస్టు చేసేంతవరకు ఈ నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే తో పాటు పరారీలో ఉన్న ఇద్దరు రౌడీ షీటర్లను కూడా అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

**సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించిన అంగన్వాడీ వర్కర్లు.**

**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 21**
ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్లు మానవహారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆ సంఘము గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు ఇప్పటి వరకు ఉన్న యాప్ లను రద్దు చేసి ఒకే యాప్ విధానాన్ని తీసుకురావాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 5జి కలిగిన కొత్త ఫోన్లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, సెంటర్లకు నాణ్యత కలిగిన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు అనేపదం తొలగించి సంక్షేమ పథకాలు కొనసాగించాలి తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనాలు పెరుగుతాయని పని భారం తగ్గుతుందని సమస్యలు పరిష్కారం అవుతాయని ఓట్లేసి గెలిపించారని అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా రకరకాల యాప్ ల పేరుతో పని భారాన్ని పెంచుతూ వేతనాలు పెంచకుండా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం చూస్తూ ఉందని ఇది ఏ మేరకు న్యాయం అని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగనవాడి వర్కర్ల సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రస్తుత సమస్యలు పరిష్కరించుకుంటే దశల వారి పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై. క్రిష్ణ మోహన్, యూనియన్ అధ్యక్షులు రుక్మిణి కార్యదర్శి కే. శుభాషిని నాయకులు జయంతి, ప్రభావతి, విజయలత, రఘురావమ్మ, కళావతి, జ్యోతి, బిందు తో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ మేరిగను పరామర్శించిన ప్రముఖులు







**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 21**
ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ మురళీధర్ ను ఆయన నివాసంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి, రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులు మేరిగ కుటుంబాన్ని పరామర్శించారు. వారు మేరిగ ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీధర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణపై వెనకడుగు ఎందుకు

## - లోక్ సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న




**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 21**
బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ల ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంపై తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ఈరోజు లోక్సభలో ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజారోగ్యం, పర్యావరణంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ స్పందించారు. 2015లో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గార ప్రమాణాలను నిర్ణయించిందని, 2021లో వీటిని ప్రాంతాల వారీగా మూడు వర్గాలుగా విభజించినట్లు తెలిపారు. వివిధ సంస్థల సిఫారసులు, శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతికత కొరత, వినియోగదారులపై పడే ఆర్థిక భారం, కోవిడ్ ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం 2025 జూలై 11న కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని మంత్రి వివరించారు. డిసెంబరు 2030 లోపు మూతపడే విద్యుత్ కేంద్రాలకు "ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్లు" అవసరం ఉండదని, అయితే ప్లాంటు మూసివేయబోతున్నట్లు ముందుగానే అంగీకారం తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. రాజధాని ప్రాంతాలు, పెద్ద నగరాల్లోని కేటగిరీ- ఏ ప్లాంట్లు 2027 డిసెంబరు నాటికి తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. కేటగిరీ-బి ప్లాంట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ సిఫారసుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. కేటగిరీ-సి ప్లాంట్లకు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ నిబంధనలు వర్తించవని, అయితే 2029 డిసెంబరు నాటికి తప్పనిసరిగా కాలుష్య వాయువులు ఎక్కువ ఎత్తులో వదిలేలా ఏర్పాటు చేసే పొడవైన చిమ్నీ ఎత్తు ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిర్ణయం పర్యావరణ సున్నితమైన ప్రాంతాల్లో గాలి కాలుష్యాన్ని నియంత్రించడానికి, అలాగే నీరు, లైమ్స్టోన్ వినియోగం, అదనపు విద్యుత్ భారం, కార్బన్ ఉద్గారాలు పెరగకుండా వనరులను సంరక్షించడానికి తీసుకున్నదని మంత్రి స్పష్టం చేశారు. అన్ని ప్లాంట్లు తమ పరిస్థితులకు అనుగుణంగా వ్యయ-ప్రయోజన విశ్లేషణ ఆధారంగా టెక్నాలజీని ఎంచుకోవచ్చని తెలిపారు. తీరప్రాంత, అంతర్రాష్ట్ర ప్రాంతాల మధ్య వేరే విధానం లేదని తెలిపారు. నిర్ణయించిన గడువులు పాటించని థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణ పరిహారం విధించబడుతుందని కూడా మంత్రి హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. వాయు కాలుష్యం వలన శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయి. కాబట్టి థర్మల్ విద్యుత్ కేంద్రాలపై కఠిన నియంత్రణలు తప్పనిసరని ఎంపీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి అవసరం ఎంత ముఖ్యమో, శుభ్రమైన గాలి ప్రజలకు అందించడం అంతకంటే ముఖ్యమైన అంశమని అభివృద్ధి, పర్యావరణం రెండూ ముఖ్యమని తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పరిసర ప్రాంతాల ప్రజలు కాలుష్యం కారణంగా రకరకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

# మీ భద్రత మా బాధ్యత

**వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.**

**రూరల్ సీఐ రాజేశ్వరరావు**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 21**
కావలి రూరల్ మండలంలోని ప్రజలకు వినాయక చవితి ఉత్సవాలు శాంతి-భద్రత- సామరస్యంతో జరుపుకోవాలని రూరల్ సీఐ జి రాజేశ్వరరావు తెలిపారు. ముందుగా మండల పరిధిలోని ప్రజలందరికీ వినాయక చవితి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ విగ్రహప్రతిష్టాపన మరియు ఉత్సవాల సమయంలో అనుసరించవలసిన ముఖ్యమైన మార్గదర్శకాలు తెలియజేశారు. వినాయకచవితి, ఉత్సవాలు పోలీస్ ,మున్సిపల్ ,విధ్యుత్ శాఖల అధికారుల అనుమతితో నిర్వహించాలి అని అలాగే అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలన్నారు .ఏవైనా గణేష్ మండపాన్ని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలంటే పోలీస్ నుండి అనుమతి తప్పనిసరి అన్నారు. ఆన్లైన్లో ద్వారా అప్లై చేయాలి అని మండపం స్థాపన రహదారి పైన, ట్రాఫిక్కు ఆటంకం కలిగించేలా ఉండకూడదన్నారు. ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేయాలి అని గణేష్ విగ్రహాలను పర్యావరణ హితం దృష్టిలో ఉంచుకొని మాత్రమే పెట్టాలి అని పాప్ (ప్లాస్టర్ ఆఫ్ పారిస్), రసాయన రంగులు వాడటం మానుకోవాలి అని గట్టి మట్టి విగ్రహాలు మాత్రమే వినియోగించాలి అని సూచించారు. మైక్ మరియు స్పీకర్లు ఉపయోగించడానికి ముందు సంబంధిత పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి అని ఉత్సవ ప్రాంగణంలో ఉత్సవ కమిటి వారు మహిళలు, చిన్నపిల్లలు, వృద్దుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అన్నారు. ఉత్సవ కమిటి వారు మండపం నందు త్రాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు ఏర్పాటుచేసుకోవాలి అని ఉత్సవ కమిటి వారు మండపంలో విధ్యుత్ అలంకరణను జాగ్రతగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్స్పీకర్లు వినియోగించరాదు అని అశాంతి కలిగించే నినాదాలు, పాటలు మరియు మద్యం సేవించడం వంటి అనుమతి లేని కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు సురక్షిత ఏర్పాట్లులు 24-7 రికార్డింగ్ ఉండాలి అని మండపాలు/ఉత్సవ ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ (నీరూ, ఇసుక) ఉండాలి అని మంటలు పట్టే పదార్థాలు దాచరాదు అన్నారు. ప్రతి మండపంలో కనీసం ముగ్గురు వాలంటీర్లు వారి కాంటాక్ట్ డిటైల్స్ స్థానిక పోలీసులకు ఇవ్వాలి అని అత్యవసర సమయంలో 112 కు కాల్ చేయాలి అని తెలిపారు. విగ్రహ నిమర్జన అధికారులు సూచించిన ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే నిమర్జన, ఊరేగింపులు, నిర్ణిత మార్గాల్లో, నిదానంగా సాగాలి అన్నారు. పటాకులు నిషేధం అని నిమజ్జనానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి అన్నారు. ఉత్సవ కమిటి వారు కచ్చితంగా ఈ నిబంధనలు పాటించాలని ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు.

# నాయుడుపేట సాగర్ మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 21**
నాయుడుపేట సాగరమాల రోడ్డు పనులను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు నాయుడుపేట ప్రాంతంలో సాగర్ మాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు. అలాగే రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం ఇప్పించేలా చూడాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి డి చౌదరి,రైతులు సన్నారెడ్డి హరినాద్ రెడ్డి,కామిరెడ్డి విజయసారధి రెడ్డి,కామిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎం భాస్కర్,కె. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమగ్ర యాజమాన్యంతో రైతులకు ఆదాయం




**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 21**
సమగ్ర యాజమాన్య పద్ధతులతో సాగు చేయడం వల్ల రైతులకు ఆదాయం చేకూరుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు అన్నారు. గురువారం ఓజిలి మండలం గ్రద్ద గుంట గ్రామంలో పీఎం ఆర్కే వి వై పథకం ద్వారా తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వారు రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ సాగు పద్ధతుల్లో,సస్యరక్షణ పద్ధతులలో మగ్ర యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు.కేవలం రసాయన ఎరువులనే వాడకుండా సేంద్రియ ఎరువులు,జనుము జీలుగ వంటి పచ్చ రొట్ట ఎరువులు లేదా పచ్చి ఆకు ఎరువులు, జీవన ఎరువులను కలిపి వాడినట్లయితే రైతుకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.నేలకు సారం,భూమికి ఆరోగ్యం,ఆహార భద్రతతో పాటు,ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమములో గ్రద్దగుంట గ్రామ వ్యవసాయ సహాయకులు, దనదీప్,జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అండ్ రెస్టారెంట్ల ఏర్పాటుకు ఔత్సాహికపరులు ఆహ్వానం

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 21**
బార్ అండ్ రెస్టారెంట్ల ఏర్పాటుకు ఔత్సాహికపరులు అందరూ ముందుకు రావాలని జిల్లా ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వర్లు కోరారు.గురువారం చీరాల ఎక్సైజ్ స్టేషన్లో ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారులు,రిసార్ట్స్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అండ్ రెస్టారెంట్ల ఏర్పాటుకు సంబంధించిన నియమ నిబంధనలని ఆయన వారికి వివరించారు.లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని చెప్పారు.సిఐ నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

